

# ఇదేం చోద్యం! కాకులు లేని ఊరుందట!

లోకులు కాకులనడం వల్లనో యేమో! చాలా నగరాల్లోనూ, పట్టణాల్లోను కాకులు కనపడడం లేదు గానీ, కాకుల్లా అరిచే నాయకులు మనుష్యులు కనిపిస్తున్నారు. కాకికి 'కావ్‌కావ్'మనడమే తెలుసు. మరి కాకిగూటిలో కోకిల గుడ్డు ఉండి కాకిచే పొదిగింపబడినా 'కావు' అని అరవదు. 'కోఓ' అని సంగీత స్వరను వినిపిస్తుంది. దానితో కాకి కోయిల సంగీతం పాడుతుందనే కోపంతో తన గూటి నుంచీ తరిమేస్తుంది. కారు బూతులలో తిట్టే నాయకులుంటేనే రాజకీయ పార్టీల వారు చేర్చుకుంటున్నారు.

నిజానికి మనదేశంలో కాకి కెంత పేరండీ!ఉదయమే ఇంటి ముంగిట పిట్టగోడ మీద చెట్టుమీదో కాకి వచ్చి అరిచిందంటే పనిబిడ్డలు 'మనింటికి చుట్టాలొస్తున్నా రమ్మా' అంటూ సంబరపడుతారు. పెద్దాళ్ళు కూడా ఎన్నాళ్ళకెన్నాళ్ళకు మనింటికి చుట్టాలొస్తున్నారండీ– అని ఇంటి ఇల్లాళ్ళూ సంబరపడేవారు. 'కాకి' శకునం వస్తే చాలా శుభం జరుగుతుందనేవారు. ఇంట్లో తద్దినం, తబుకూ వచ్చినపుడు గోడమీద పెట్టిన పప్పు అన్నం ముద్దను పెట్టగానే కాకి వచ్చి తిన్నదంటే– సంబరపడిపోతూ, నేను చెప్పలేదూ మా అమ్మకు నేనెంతో యిష్టమని– ఇలా వచ్చి అలా ఒక్క మెతుకైనా విడవకుండా తినేసిందని సంబరపడతాం. ఒక వేళ కాకి రాలేదో, ఏం లోపం చేసేనా– అమ్మా! వచ్చి తినలేదు యని అపరాధం చేసినట్టు చెంపలేసు కుంటాం. ఆ సమయంలో వచ్చిందనుకోండి– మా అమ్మ నన్ను క్షమించిందని సంబరపడతాం. ఇదొక నమ్మకం. తరతరాల నుంచీ వస్తున్న ప్రగాఢ నమ్మకం

మరో విశేషం కూడా ఉంది. 'ఒరేయ్! నీవు కాకి చేత కబురుపంపినా రెక్కలు కట్టుకుని వస్తానురా– అని చెప్పి సంతృప్తిపరుస్తారు. 'కాకి'తో మన దేశంలో చాలా నమ్మకాలున్నాయ్. కాకులు దూరని కారడవిలోకి నేను వెళ్ళానురా– అంటాం. కాకి వెళ్ళని నిగూఢ ప్రదేశం లేదు. ఒక్క ఇంట్లోనే ప్రవేశించదు. ప్రవేశిస్తే అశుభమే!

కర్నూలు జిల్లాలోని బనగాని పల్లెలో యాగంటి అనే ఊరున్నది. ఆ ఊరిలోకి 'కావుకావ్' అన్నా, 'కేర్ కేర్' అన్నా, రాశుల కొద్దీ అన్నం పోసిననూ కాకులు రావు. ఇది విచిత్రం కదా! ఇదేమైనా అమెరికానా? ఇందుకుగాను ఒక పురాణ కథ చెబుతారు!


యాగంటి ఏంవీ ఎడారి కాదు, చుట్టూ కొండలు, కోనలు, జలపాతాలున్నాయ్. ఆ రోజుల్లో అగస్త్యమహర్షి అందమైన ఆ ప్రాంతం సందర్శిస్తూ అక్కడొక వేంకటేశ్వరాలయం నిర్మించే సంకల్పం చేసారు. వేంకటేశ్వరుని శిలావిగ్రహం ఉలితో చెక్కించే సమయంలో గోరుమీద సుత్తి పడి బొటనవేలు విరిగిపోయింది. ఇది విఘ్నంగా భావించిన అగస్త్యులవారు శివుని కోసం ఘోరమైన తపస్సు చేసారు. ఆయన ఏకాగ్రతతో తపస్సు చేస్తూంటే కాకులు గుమికూడి అరవడం మొదలుపెట్టాయ్. మనం చేసే బందుల్లోనూ, సమ్మెల్లోనూ అరిచినట్టు అరిస్తే ఋషి సహించగలడా? చేసే తపస్సులో ఏకాగ్రత పోయింది. కోపోద్రిక్తుడైన అగస్త్యుడు దుష్ట కాకుల్లారా మీకిక్కడ ఎప్పటికీ స్థానం ఉండదు. వస్తే చస్తారు' అన్నాడు. ఇప్పటికీ కాకులు అక్కడ తప్ప ఇతర పక్షులు తిరుగుతూనే ఉంటాయ్. కాకి రాదు. కాకి సంచారం ఉండదు.

అగస్త్యుని కోపం తగ్గగానే శివుడు ప్రత్యక్షమై–'మహర్షీ శాంతించు, నీ తపస్సు ఏకాగ్రతదీక్షను మెచ్చాను. వేంకటేశ్వరుని విగ్రహం విషయంగా విచారించకుము. ఇక్కడ నేను లింగాకారంలో గాకుండా ఉమాసమేతుడనై ఏకశిలపై వెలసి భక్తులను రక్షిస్తూంటాను. అంటూ అన్న ప్రకారం ఉమాపతి పార్వతీ సమేతంగా వెలిశాడు. ఆలయ ముఖ మండపంలో నందీశ్వరుడు స్వయంభువుగా వెలిశాడు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు ఈ బసవన్నను జూచి, బసవన్న రోజురోజుకూ పెరుగుతూ, ఎంతో ఎత్తుకు పెరిగి కలియుగాంతమున 'రంకె' వేస్తాడని కాలజ్ఞానంలో చెప్పారు. భారత పురావస్తుశాఖ ఈ ఎదుగుదలను నిర్ధారించింది. ప్రతీ కార్తీక మాసంలోనూ, శివరాత్రికీ విశేషంగా లక్షలకొలదీ భక్తులు వస్తారు. చుట్టుపక్కల పర్వతసాణువులు గుండా వచ్చిన నీరుతో పుష్కరిణి పుట్టింది. ఈ పుష్కరిణిని అగస్త్య పుష్కరిణి అని పేరుపెట్టారు. యాగంటిలో సహజసిద్ధంగా ఎన్నో గుహలు ఏర్పడ్డాయి. వీటిల్లో రోకళ్ళ గుహ, వేంకటేశ్వర స్వామి గుహ, అనేక గుహలున్నాయి. అగస్త్య మహర్షి స్వయంగా ఉమామహేశ్వరులను ప్రతిష్టచేసారు. కర్నూలు నుంచీ 70 కిమీ బనగానపల్లి, అక్కడ నుంచి 15 కిమీ ప్రయాణించి యాగంటి చేరుకోవచ్చు. ●

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది
AMBICA DURBAR BATHI
అంబికా దర్బార్‌బత్తి

Lovely Stay at Holy Tirupathi The Gateway of Lord Balaji
HOTEL MAYURA
204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"

# హిమ ప్రళయాన్ని నిలుపుదల చేయండి! భారతదేశ ముంపుకు కారకులు కావద్దు!




ఏ గగన చుంబిత శిఖరాగ్రానికైనా మూలాధారం భూమి. లవణాది రసాయన ధాతువులునో, కాంచనాది లోహాలనో, రుచ్యపు ఫలాలను అందించి ప్రాణులకు జీవపుష్టినిచ్చేది భూమే! ఏకశిలా ప్రాకారాలపైన నాగార్జునాది గిరులపై సిరులు చిలికే శిల్పలహరి కుద్దీపనం చేసింది భూమీ! బంగారమూ పండించి యిచ్చింది. బొగ్గునూ పండించి యిచ్చింది. ఔషధులను పండించి యిచ్చింది. గాలి, నీరు, వెల్తుర్ల కాంతి పుంజాలను ప్రసాదించింది భూమే! భూమిని తవ్వి మందు పాతర్లతో భూమాతను క్షుద్బాధను పెడ్తున్నా కన్నతల్లిలా క్షమా, కరుణ, సహనములతో ఆదరిస్తుంది.

ఆనాడు పర్వతాల రెక్కలను ఇంద్రుడు విరగకొట్టినా ఈ నాడు మానవుడు బాంబులు పెట్టి పిండి పిండి చేస్తున్నా సహిస్తూనే ఉంది. శిల్పి కొట్టిన ఉలిదెబ్బలు కళా సౌందర్యాన్ని ప్రతిబింబింప చేస్తుంది గానీ, కన్నీరు కురిపించడం లేదు. ఎండ, వాన, చలి, వడగాల్పులకు మనిషి పోటులు పొడిచి రాటులవేసి సౌధాలను నిర్మించుకొనే ఆవాసానికి భూమే ఆధారంగా నిలిచింది. పాతాళం వరకూ గోతులు తవ్వి పునాదులు వేస్తారూ? బోరులు (లోతుబావులు) తవ్వి ధరణి నేక కదలించివేస్తారు? ఇప్పటికే కొండలను పిండిచేస్తూ, ప్రాజెక్టులు కట్టడం, హిమాలయముల్లోని 'ధారా దేవత' ఆలయం పడగొట్టడంతో అక్కడున్న వృక్షాలూ, వాగులు దారి తప్పాయి. కేదారినాథ్ ప్రమాదం ఒక చురక మాత్రమే! ఇలా లక్షల మంది ఒక్కుమ్మడిగా వెళ్లి, కాలుష్య కారకులైతే సూర్యుడు వేడిమ పెరుగుతుంది. హిమం కరుగుతుంది. ఇప్పటికే కొన్ని హిమపర్వత గిరులు వేడిమికి గురియై, హిమం కరిగి వాగుల్లోకి ప్రవేశిస్తుందనే వార్తలు వస్తున్నాయ్. ఇలాగే మానవ దురాక్రమణం కొనసాగితే, హిమ శిఖర శ్రేణుల్లోని మంచు కరగి, ఇండియాను (భారతదేశంగా వ్యవహరింపబడటం లేదుగా!) జలప్రళయంలో ముంచివేసే ప్రమాదం పొంచి ఉన్నది. మానవుడు, రాక్షసుడుగా మారి విధ్వంసాలను సృష్టిస్తుంటే నారాయణుడు శిక్షింపక మానడు. కేదార్‌నాధ్ జల ప్రళయానికిదే కారణం గ్రహించండి. గ్రహించి దేశభవిత్యాన్ని ఆలోచించండి. ●










# శ్రీరామకథా స్తుతిని చేస్తూ, శ్రావ్యంగా గానం చేసే ముస్లిములెందరో ఉన్నారు!

## -విశాఖలో అబ్దుల్ అజీజ్ రామాయణగానం భక్తి సుధాసారం! -

ఆనాటి కబీర్ నుంచీ ఈనాటి అజీజ్ వరకూ రామాయణ సుధాసారాన్ని గ్రోలిన ముస్లిములు ఒకరని చెప్పగలమా, వందమందని చెప్పగలమా? ఎందరో ఎందరో ముస్లిములు రామచరిత మానసులు. విశాఖపట్టణంలో కంచరపాలెం గౌరీనగర్‌లో శ్రీ ఆదారి సూర్యనారాయణగారి సంస్మరణ సభ జరిగింది. అందు కవి, గాయకుడు, హరికథకుడు, వచన కవితా పీఠం నిర్వహిస్తున్న అబ్దుల్ అజీజ్, శ్రీరామచంద్రుని రాజత్యాగం నుంచీ విభీషణ పట్టాభిషేకం వరకూ గల రామాయణ కథను రస రమ్యంగా వినిపించి, ఆహూతుల్నీ ఆనందభక్తి తరంగాల్లో ఊయలూలించడమును ఎందరో ప్రశంసించారు. రామాయణ కథలో ఎంతో నిస్వార్థత, స్వార్థరహిత చింతన, సకల ప్రాణుల శ్రేయోకాముకత్వం ఉందని ఆయన వివరించడంలో మత సామర స్యాని కింతకన్నా కావలసినదేముంది. ఈ సభలోనే గాయని శ్రీమతి లలిత ప్రభాకర్ గీతా శ్లోకాలను శ్రావ్యంగా పాడారు. రాగమాలిక ఆర్కెస్ట్రా సహకారమం దించింది. రామోవిగ్రవాన్ ధర్మః అనుభవాన్ని అందరూ ఆకళింపు చేసుకుంటే శ్రీరాముడు సర్వమతాలకూ ఆదర్శనీయుడనే విషయం అవగాహనమవుతుంది. **రామ్ రహీం ఏక్ హై** అనే భక్తులైన ముస్లిములూ ఉన్నారు. అయోధ్యలోని రామాలయ నిర్మాణానికి ప్రతిబంధకులు ముస్లిములు కారనీ రాజకీయ నాయకులేనని నా అభిప్రాయం. ●



# గతం గతః కాకూడదు!

**గతం త్రవ్విన కొద్దీ తెలుగు సారస్వత ఘన చరిత్ర తెలుస్తూంది.
పుడమిని త్రవ్వినకొద్దీ జలధారలెలా పొంగుకు వస్తాయో,
మద్రాసులో అంతర్హృదయంగా ఉన్న తెలుగు చరిత్ర బయటపడుతూంది.
ఆ బీజాలు యింకా ఈ భువిలో పాదుకుని ఉన్నాయ్**

## వృత్తాంతితో తెలుగు పత్రికల ఆరంభం




మన తొలి పత్రిక ఏదీ అన్న అంశం మీద అందరూ ఏకీభవించిన సమాధానాలు లభించలేదని ప్రముఖ పత్రికా రచయిత పొత్తూరి వెంకటేశ్వరరావు 'ఆంధ్రజాతి అక్షర సంపద తెలుగు పత్రికలు'లో అన్నారు. 1835బ నాటికే 'కొన్ని వార్తాపత్రికలు వెలువడ్డాయని బ్రౌన్ తన నిఘంటువు ముందుమాటలో రాయడం విశేషం. మొదటి పత్రిక 'వృత్తాంతి' కావచ్చు. ఈ పత్రిక 1837-38 మధ్య మొదలై, 1841 చివరి వరకు వెలువడి ఉంటుందని పరిశోధకుల అంచనా. దీని ప్రతులు లభ్యం కాలేదు. మన మొదటి పత్రిక భావిస్తున్న 'వృత్తాంతి' మద్రాసు నుంచి ప్రతి గురువారం వెలువడేది.

## ఆద్యుడికి వందనం




'వృత్తాంతి' ప్రతులు లభ్యం కాకపోయినా, ఆ పత్రిక సంపాదకుని పేరు మాత్రం వెలుగు చూసింది. ఆయన మండిగల వేంకటరాయశాస్త్రి. కడప ప్రాంతానికి చెందిన పండితుడు. ఆయన 1842 (జూలై 21)లో వెలుగు చూసిన 'వర్తమాన తరంగిణి' (తెలుగువారి రెండవ పత్రిక)కి ఓ సంపాదక లేఖ రాశారు. 'వర్తమాన తరంగిణి' వ్యవస్థాపకుడు సయ్యద్ రహిమతుల్లా సాహెబ్. ఇది వార పత్రిక. ఈ పత్రికను రహిమతుల్లా నుంచి పువ్వాడ వెంకటరావు కొనుక్కుని ఉండవచ్చునని పరిశోధకుల అభిప్రాయం. ఇది కూడా మద్రాసులోనే అచ్చయ్యేది. నెల చందా ఒక రూపాయి. పత్రికతోపాటు తమ ముద్రణాలయంలో అచ్చువేసిన కొన్ని కావ్యాలను గురించి ప్రకటన ఇచ్చింది.

## పత్రిక 'నవ'నవలాడాలి



మహామహోపాధ్యాయ కొక్కొండ వెంకటరత్నం పంతులు 'ఆంధ్రభాషా సంజీవని' పత్రికను నవంబర్ 28, 1871లో మద్రాసు నుంచి ప్రారంభించారు. ఇందులో పత్రికకు తొమ్మిది లక్షణాలు ఉండాలని ప్రతిపాదించారు. పాఠకుల లక్షణాల నుంచి సంపాదకుని వరకు అందరి గురించి పద్యాలలో ఆయన నిర్వచనాలు ఇచ్చారు. సంపాదకుడికి పాండిత్యం, సత్ప్రవర్తనలతోపాటు ధైర్యం కూడా ఉండాలని ఆయన రాశారు.

## శ్రీరంగరాజచరిత్రముతో శ్రీకారం



క్రీస్తు శకం 1865లో బంకించంద్ర చటర్జీ రాసిన బెంగాలీ నవల 'దుర్గేశనందిని' భారతీయ భాషలలో వచ్చిన తొలి నవలగా పరిగణిస్తారు. ఈ నవల వచ్చిన కొద్ది సంవత్సరాలకే అంటే 1872లో తెలుగులో తొలి నవల వెలువడింది. అది నరహరి గోపాలకృష్ణమసెట్టి 'శ్రీరంగరాజ చరిత్రము'. దీనికే 'సోనా బాయి పరిణయము' అని మరోపేరు. ఇది చాలా కాలం అజ్ఞాతంగా ఉండిపోయింది. కొక్కొండ వెంకట రత్నం పంతులు 'మహాశ్వేత' (1867)ను తొలి నవలగా పరిగణించిన ఉన్నారు. కానీ అది బాణుడి 'కాదంబరి'లోని మహాశ్వేత వృత్తాంతానికి




అనుసరణమే కానీ, స్వతంత్ర రచన కాదు. కందుకూరి వీరేశలింగం 'రాజశేఖర చరిత్రము' మన తొలి తెలుగు నవల అని కొద్దికాలం అన్నారు. 1872 నుంచి ఇప్పటిదాకా తెలుగు నవలకు 140 సంవత్సరాల చరిత్ర ఉన్నది. 'చింతామణి' అనే పత్రిక నవలల పోటీ నిర్వహించినపుడు (1894) పలు నవలలు వెలుగు చూశాయి. అందులో ప్రథమ బహుమతి పొందిన 'రామచంద్ర విజయం' చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి రచన. 'మంజువాణీ విజయము' (వనప్పాకం అనంతాచార్యులు), 'ధర్మవతీ విలాసము' (ఖండవల్లి రామచంద్రుడు), 'వివేక విజయము (గోటేటి కనకనరాజు) నవలలు కూడా బహుమతులు పొందాయి. ఇక తెలుగులో చారిత్రక నవలకు ఆద్యుడు చిలకమర్తి లక్ష్మీనరసింహంగారే! 1896లో ఆయన రాసిన 'హేమలత' అన్న నవలకు ఆ గౌరవం దక్కింది.

## పత్రికాలోకంలో తొలి రాజకీయ పత్రిక



ఆవుల చినపార్థసారథి నాయుడు 1885లో స్థాపించినట్లు చెబుతున్న 'ఆంధ్రప్రకాశిక'ను తొలి రాజకీయ పత్రికగా పరిశోధకులు భావిస్తున్నారు. కొంతకాలం ఇది దినపత్రికగా కూడా నడిచింది. మద్రాసు తెలుగువాడైన ఏసి పార్థసారథి నాయుడు అక్కడ నుంచే పత్రిక వెలువరించారు. తొలిదినపత్రికగా 1887లో దేవగుప్తం శేషాచలపతిరావు గుంటూరు నుంచి వెలువరించిన 'సత్యార్థ ప్రకాశిక' అని కూడా ఒక అభిప్రాయం ఉంది. 'సత్యార్థ ప్రకాశిక' పత్రికలో 1908లో ఇచ్చిన ఒక ప్రకటన ప్రకారం ఇది ఆనాటికి దినపత్రికగా వెలువడుతున్న సంగతి తెలుస్తున్నది.

## ముద్రణోదయం



తెలుగు అచ్చురూపం సంతరించుకున్నది తెలుగు నాట కాదు. మొదట జర్మనీ నందు రాజమండ్రిలో పోసిన అచ్చులతో బైబిలు తెలుగులో వెలువడింది. తరువాత శ్రీరాంపూర్ (బెంగాల్)లోనూ తెలుగు పుస్తకాలు అచ్చయినాయి. తెలుగు అక్షరాల పోత కూడా శ్రీరాంపూర్‌లోనే మొదలైంది. ఐస్‌లాండ్ దేశీయుడు ఒలప్పన్ తన యాత్రాగాథలో తెలుగు మాటలను రోమన్‌లిపిలో అచ్చువేశాడు. జాన్ ఫ్రయర్ అనే నావికుడు ఈ లిపిని తన పుస్తకం 'ఎ న్యూ అకౌంట్ ఆఫ్ ఈస్ట్ ఇండియా అండ్ పర్షియా'తో 1698లో పాశ్చాత్యులకు మొదట పరిచయం చేశాడు. బెంజిమిన్ షుల్‌జ అనే క్రైస్తవ మిషనరీ 'కాన్‌స్పెక్టర్ లిటరేచరే తెలుగు' అనే తెలుగు వర్ణమాల పుస్తకాన్ని 1747లో జర్మనీలోని హాలేలో అచ్చువేశాడు. మనదేశంలో కూర్పు అక్షరాలతో ముద్రణ పని 1806లో మొదలయిందని సిపీ బ్రౌన్ రాశారు. కానీ 1830 వరకు గాని తెలుగు ముద్రణ అభివృద్ధి కాలేదు.

## కృష్ణా పత్రిక



ఇరవయ్యో శతాబ్దం పత్రికా చరిత్ర 'కృష్ణా పత్రిక'తో మొదలయింది. ఫిబ్రవరి1, 1902లో కొండా వెంకటప్పయ్య ఈ పత్రిక ప్రారంభించారు. మచిలీపట్నం కేంద్రంగా వెలువడిని ఈ పత్రిక తెలుగు సాహిత్యానికీ, స్వాతంత్ర్యోద్యమంలో తెలుగువారు విశేష పాత్ర పోషించడానికి తాత్విక భూమికను ఏర్పరచిన పత్రిక. వెంకటప్పయ్యతోపాటు, దాసు

## మాలతీచందూర్ కనుమూత!



చెన్నయ్‌లోని వృద్ధతరం తెలుగు సాహితీరత్నాలు ఒక్కొక్కరే జగతి నుంచి రాలిపోతున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం మాలతీచందూర్ భర్త చందూర్ నాగేశ్వరరావు నిండు నూరేళ్ళ అంచుకు వచ్చి శతానందం పొందకుండానే వెళ్ళిపోయారు. అంతక్రిత వత్సరం బి.ఎస్.ఆర్. కృష్ణ వెళ్ళిపోయారు. ఆగస్టు 21న మాలతీ చందూర్ శివసాయుజ్యం చెందారు. ఈ అన్యోన్య దంపతులెపుడూ అనారోగ్యవాత పడినట్టు తెలియదు. వారి వయసెంతో పోయేవరకూ తెలియదు. వయసు తెలుపుకోవడం, జన్మదినం పండుగులు చేసుకోవడం జరుగలేదు. జవ్వనులుగా జీవించారు. నాగేశ్వరరావుగారు (ఎన్.ఆర్. చెందూర్) తాను రచయితగా రాణించడం కన్నా సతీమణి మాలతిని రచయితగా రాణించడానికే అధికకృషి చేసారు. 'జగతి' ద్వారా ఆయన, మహిళా ప్రగతి రచయిత్రిగా మాలతీగారూ జగతి జనుల కెరుక. 'ప్రమదావనం' 'అడగండి చెబుతాను' 'వంటలూ, పిండివంటలు' ఆంగ్లానువాద నవలతో మహిళా లోకాన్ని విశేషంగా ఆకట్టుకున్న రచయిత్రి. ఈ 87 సంవత్సరాల వయసులో కూడా కర్రపట్టుకుని నడచి ఎరుగరు. సామాజిక కార్యక్రమాల్లో కూడా ఆమె అలసట లేకుండా నడిచారు. ఆది శక్తికి కన్నుపడి తన లోకంలో 'ప్రమదావనం' రాయాలని తీసుకువెళ్ళి ఉంటుంది. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ ఆదిదంపతులను ప్రార్థిస్తున్నాను.

నారాయణ రావు, అవటపల్లి నారాయణరావు సంపాదకమండలిలో పనిచేశారు. పక్షపత్రికగా ప్రారంభమై, వార పత్రికగా మారింది. 1907లో ముట్నూరి కృష్ణారావు సంపాదకుడయ్యారు. ఇప్పుడు పిరాట్ల వెంకటేశ్వర్లు దినపత్రిక నడుపుతున్నారు.

### ఆంధ్ర పత్రిక, భారతి




కాశీనాథుని నాగేశ్వరరావు సెప్టెంబర్ 9, 1908 సంవత్సరంలో బొంబాయిలో మొదట వారపత్రికగా ప్రారంభించారు. 1910 నుంచి ఆంధ్రపత్రిక ఉగాది సంచికలు ప్రచురించడం మొద లయింది. వీటిలో కొన్నింటికి పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి సంపాదకులు. ఆంధ్ర పత్రిక వారపత్రికను మద్రాసుకు తరలించడంతోపాటు, ఆంధ్ర పత్రిక దినపత్రికను కూడా ఏప్రిల్ 1, 1914లో కాశీనాథుని నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆంధ్ర పత్రికకు కొద్దికాలం గాడిచర్ల హరిసర్వోత్తమరావు సంపాదకులు.

### తెలంగాణా స్వాభిమాన గోల్కొండ కవుల సంచిక




తెలంగాణా అస్థిత్వ ప్రకటనలో భాగంగా వెలువడిని అత్యుత్తమ సాహితీ ప్రయత్నం 'గోలకొండ కవుల సంచిక'. తెలంగాణాలో కవులు లేరన్న దుష్ప్రచారానికి దీటైన సమాధానం ఈ సంచిక. నిజానికి తెలంగాణాలోనే అనేక సాహితీప్రక్రియలు మొదటగా వెలువడినాయి. అనేమంది కవులంతో తెలుగు సాహిత్యం సుసంపన్నమైనది తెలంగాణా లోనే. ఈ వాస్తవం తెలియని ముడుంబై రాఘవాచార్యులు 1934 ఆనాటి గోలకొండ వార్షిక సంచికను సమీక్షిస్తూ తెలంగాణాలో కవులు పూజ్యం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందుకు సురవరం ప్రతాపరెడ్డి తీవ్రంగా స్పందించారు. తెలంగాణా సాహిత్య, సామాజిక, సాంస్కృతిక రంగాలలో విశేష కృషి చేసినవారు సురవరం ప్రతాపరెడ్డి. ప్రతి విమర్శలకు తావు లేకుండా నిర్మాణాత్మకమైన సమాధానం ఇవ్వడానికి పూనుకున్నారు. తెలంగాణా కవులంతా తమ రచనలు పంపవలసిందని తమ పత్రిక ద్వారా విజ్ఞప్తి చేశారు. 354 మంది కవులు రచనలు పంపినారు. శేషాద్రి రమణ కవులు, ఆదిరాజు వీరభద్రరావు సహకారంతో ఆరు నెలల వ్యవధిలోనే డిసెంబర్ 12, 1934న 'గోలుకొండ కవుల సంచిక' వెలువడింది.

### అహో అవధానం!



'అష్టావధానం', 'శతావధానం' అన్న పదం బంధాలు తెలుగు భాషలో నుడికారాలుగా మారి పోయాయి. కష్టమైన పనిచేసినప్పుడు. ఒకేమారు ఎన్నో పనులు చేయవలసివచ్చినప్పుడు ఈ నుడి కారాలు వినపడుతూ ఉంటాయి. అవధాన విద్య సాహిత్య రంగానికే పరిమితం కాదు. సాహిత్యే తర రంగాలలో కూడా దీనిని అనువర్తింప చేయవచ్చు. 17వ శతాబ్దం నాటికే 20 రకాల అవధానాలున్నట్లు ప్రబంధ రాజవేంకటేశ్వర విజయ విలాసం'లో గణపవరపు వేంకటకవి తెలియ జేశాడు. అంతకు ముందు ఐదు వందల ఏండ్లు, అంటే క్రీస్తు శకం 1285 నాటికి జక్కన తాత పెద్దయామాత్యులు 'ఎవ్వదేయవధాన మెఱుగునయ్యవధానమున వానికించుకములు సూపనేర్తు'నని చెప్పుకున్నాడు. అంటే ఇప్పటికి 750 ఏళ్ల క్రితమే ఎన్నో అవధానాలుండేవి. అవి చాలవరకు మరుగన పడిపోయాయి. 'అష్టావధానం', 'శతావధానం' మాత్రం నిత్యనూతనాలై కాలాను గుణంగా మార్పులు చెందుతూ పండిత పామరుల్ని అలరిస్తూనే ఉన్నాయి. శ్రీనాథుని 'శివరాత్రి మహత్యం'లోను, కొరవి గోపాలరాజు 'సింహాసన ద్వాత్రింశిక'లోను అష్టావధాన ప్రసక్తి ఉంది.

శతావధానాన్ని గూర్చి చెప్పుకొన్నప్పుడు క్రీస్తు శకం 1285 ప్రాంతంలో కాకతీయ ప్రతారుద్రుని ఆస్థానంలోని కొలచల్మ మల్లినాథుడు తొలి సంస్కృత శతావధానిగా కనిపిస్తాడు. క్రీస్తుశకం 1550 ప్రాంతానికి చెందిన రామరాజ భూషణుడు విభిన్న అవధాన ప్రజ్ఞల సమాహారంగా కనిపిస్తాడు.

ఇప్పటివరకు అవధాన చరిత్రలో 50 రకాల అవధానాలు నమోదైనాయి. క్రీస్తు శకం 1870 ప్రాంతంలో శ్రీ మాడభూషి వేంకటాచార్యుల వారి నుంచి ఈ నాటి దాకా అవధానాలలో ఎన్నో పరిణామాలు చోటచేసుకున్నాయి. క్రీస్తు శకం 1760 ప్రాంతంలో శ్రీ ప్రతివాద భయంకర వీరరాఘవాచార్యులు చేసిన సహస్రావధానం నుంచి ఇటీవల జరిగిన సహస్రావధానంలో ఎన్నో రీతులున్నాయి. తరువాత తిరుపతి వేంకటకవులు, కొప్పరపు సోదర కవులు, వేంకట రామకృష్ణ కవులు ఇతర ఎందరో మహామహులు ఈ ప్రక్రియపై ఆసక్తి కనపరిచారు. ఆదిభట్ల నారాయణదాసు, పింగళి–కాటూరి, వేలూరి శివరామశాస్త్రి, పళ్లెపూర్ణ ప్రజ్ఞాచార్యులు, త్రిపురనేని రామస్వామి చౌదరి, బలిజేపల్లి, వేదుల, ఉమర్ ఆలీషా, పుట్టపర్తి నారాయణాచార్యులు, మేడూరి ఉమాహేశ్వరం, సీవీ సుబ్బన్న, కోవెల సుప్రసన్నాచార్య, నరాల రామారెడ్డి, మేడసాని మోహన్, మాడుగుల నాగఫణిశర్మ, గరికిపాటి నరసింహారావు, వద్దిపట్ల ప్రభాకర్, రాళ్ళబండి కవితా ప్రసాద్, కడిమెళ్ల వరప్రసాద్ వంటి ఎందరో ఈ ప్రక్రియలలో మంచి పేరు తెచ్చుకున్నారు.

### స్మృతిధ్వని

దురాచారాలూ, దురాలోచనలూ దుర్మార్గాలను, దుర్ధోరణలూ, దురాగతాలతోనే నాగరిక ప్రపంచం క్రూర నడక నలవరచుకున్నది.

**సరస సౌవర్ణ ససని ప్రపూర్ణ**
**నేత్ర పర్వమొనర్చు నీ క్షేత్రలక్ష్మి**
**పంట కుంకులతో పాలుగారు**
**బాలునాడించు బాలెంతరాలు వోలె**

–అని తన కలంతో సంతోష తరంగాలను పులకరింపజేసిన కవి జంధ్యాల పాపయ్యగారి మాటలేకోనలందు కలిసిపోయాయో!


నేటి నవనాగరిక లోకంలో పల్లెలేవీ? కడుపార తిండిపెట్టే సరస సౌవర్ణ వర్ణ సస్యాలతో పంటకంకులతో పాలుగారు నేతపర్వము కూర్చే పంట క్షేత్రములేవీ?

నాగలి, కాడి పట్టి పొలందున్నే రైతులేరీ, పారలతో కలుపుతీసి, పశువులముతో ఎరువులు వేస్తూ ముక్కారు పంటలు పండించేవారేరీ?

# శ్రీ.జి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

బుద్ధిని ఉన్నత విషయాలతో, అద్వితీయమైన ఆదర్శాలతో నింపుకోండి. అప్పుడే అద్భుతాలను సాధించగలరు. - స్వామి వివేకానంద






శ్రీమతి మాలతీచందూర్ గారి మరణవార్త చెన్నై తెలుగువారినందరిని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆవిడ లేరు అంటే నమ్మలేక పోతున్నాం. ఎందుకంటే ఎపుడూ నవ్వుతూ, చలాకీగా కనిపించె ఆమె అనారోగ్యంగా వున్నారనే వార్త ఎపుడు వినలేదు. అంతకు 15 రోజుల క్రితం కూడా ఆవిడతో నేను మాట్లాడాను. ప్రపంచ తెలుగు సమాఖ్యలో శ్రీ బియస్ఆర్ కృష్ణగారితో ఎంత చనువు నాకుండేదో మాలతీచందూర్గారితో కూడా అంతే చనువు ఏర్పడింది. నన్ను పదే పదే కనీసం 10 సార్లయినా ఆవిడ ఇంటికి రమ్మన్నారు. ఎందుకో అది జరగలేదు. ప్రపంచ తెలుగు సమాఖ్య వారి పత్రికపరంగా మాలతీచందూర్గారితో గత సంవత్సరంగా పరిచయం ఏర్పడింది. నాకు ఎన్ఆర్ చందూర్గారు బాగా తెలుసు. నా చిన్నప్పుడు తెలుగు సినిమా ప్రివ్యూలలోను, ఆ తరువాత కొంత కాలానికి ప్రెస్ సంబంధించిన విషయాలు మాట్లాడుకుంటూ వుండేవారం. ఒకసారి ఆయన గురించి ప్రముఖాంధ్రలో రాసినపుడు ఆయన థాంక్స్ చెబుతూ పోస్టుకార్డు రాశారు. మొట్టమొదటి సారిగా మాలతీచందూర్గారిని మైలాపూరులోని పొట్టిశ్రీరాములు మెమో రియల్ హాలులో కలుసుకుని నన్ను పరిచయం చేసుకున్నాను. మొదటి పరిచయంలోనే అలాగే నిలబడ్డావేం పక్కనే కూర్చో అంటూ చనువుగా మాట్లాడారు. ఆ తరువాత రెండు, మూడు పుస్తకావిష్కరణ సభలలో కలిసాను. ఒకసారి నువ్వు వెంకటేశ్వరరావు కదా మరి జీవిరావ్ అంటావేమిటి అని అడిగారు. నాగేశ్వరరావు ఎన్ఆర్ చందూర్ అయినట్టూ నేను జీవిరావ్నండీ అన్నాను నవ్వుతూ. ఒక పుస్తకావిష్కరణ సభలో నన్ను మాట్లాడమన్నారు. సమయం అయ్యింది నేను బయలుదేరుతాను అంటూ మాలతీచందూర్గారు లేవబోయారు. ఆవిడదగ్గరగా వెళ్లి నేను మాట్లాడు తున్నాను మీరువెళ్లిపోతే ఎలా అండీ అంటే, సరే కూర్చొంటాను తొందరగా మాట్లాడు అన్నారు. ఆవిడ మాటలు వింటూంటే ఇంటిలో హాలులో కూర్చొని అమ్మమ్మ, అమ్మ, పిన్ని, అత్తయ్యలతో కూర్చుని సరదాగా మాట్లాడితే ఎలా వుంటుందో అలాగా ఆవిడ మాటలు ఆప్యాయంగా వుంటాయి. ఆవిడతో సంవత్సరంగానే నాకు పరిచయం. కాని చాలాసార్లు మాట్లాడుకున్నాం. ఆవిడ ఎన్నిసార్లు పిలిచినా ఇంటికి వెళ్లలేకపోయాననే అదే బాధ ఎక్కువగా వుంది. ఆవిడతో ఒకసారి నేను మాట్లాడుతూ జగతిని తీసుకురావచ్చు కదా అంటే అన్నీ నువ్వు చూసి పెడతానంటే సరే, మొదట జగతి ఏన్యువల్ నంబర్ (Annual Number) తెద్దాం అన్నారు. ఇంతలోనే ఇలా జరిగింది. ఏమిటో ఆమె మరీ గుర్తుకువస్తున్నారు. ఆ తెల్లటి జుట్టు, జరీ అందమైన కాటన్చీరలో హుందాగా నడుస్తూంటే చూడటానికి భలేగా వుండేది. ఆవిడ ఆత్మకు శాంతి చేకూర్చమని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

× × ×

ఈ మధ్యన పెళ్లయిన మా అమ్మాయి బెంగుళూరులోని ఇంటికి వరలక్ష్మీవ్రతం చేయించడానికి నేను మా ఆవిడ, చిన్నమ్మాయి రైలులో వెళ్లాం. ఆగస్టు 16 వ్రతం. అందుకనే ఒక రోజు ముందుగా వెళ్లాలి కాబట్టి ఆగస్టు 15 ఉదయం రైలుకి బయలుదేరాం. 7.30 గంటలకు ట్రైన్కి ప్రొద్దునే 5 గంటలకు బయలుదేరాం. 2.30 గంటల ముందు స్టేషన్కు వెళ్లాల్సివచ్చింది. కారణం టెర్రరిజం, భద్రతా కారణాలా దృష్ట్యా మనుషుల్ని, లగేజీలని, రైళ్లను చెక్చేసి పంపించాలి. మనం వారితో సహకరించాలి. నిజమే కానీ దీనికంతటికీ కారణమైనవారిని నెత్తిన ఎక్కించుకొని దేశ స్వాతంత్ర్య దినాన్ని మనం సంతోషంగా జరుపుకోలేకపోవడం బాధాకరమైన విషయం. భయంతో బిక్కుబిక్కుమంటూ జరుపుకోవడం శోచనీయం. పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మైన్మార్ (బర్మా), నేపాల్, చైనా ప్రతి దేశం సరిహద్దుల్నుంచి మనదేశానికి చొరబాటులున్నాయి. మన భూభాగం ఆక్రమించుకోవడాలు కూడా జరుగుతున్నాయి. కాని ప్రభుత్వానికి ఏమి పట్టనట్టు కూర్చుని వున్నారు. ఇంకొకపక్క దేశంలోని వారు దేశాన్ని దోచుకుని తింటున్నారు. అదేదో సినిమాలో నూతన్ప్రసాద్ చెప్పినట్టు దేశం క్లిష్ట పరిస్థితుల్లో వుంది. భగవంతుడా మమ్ము కాపాడవయ్యా!

× × ×



మా కుటుంబం చాలా కాలంగా షిరిడీసాయిబాబా భక్తులం. కులదైవం వేంకటేశ్వరస్వామి. ఏ పని మొదలు పెట్టినా ఆ ఏడుకొండలవాడు, సద్గురువు దగ్గిర నుంచే ప్రారంభిస్తాం. అందుకే మా ఇంటిపేరు కూడా 'శ్రీ వేంకటసాయి నిలయం'. సరిగ్గా పన్నెండేళ్లక్రితం మా కుటుంబంలో అందరం కలిసి మొట్టమొదటిసారిగా షిరిడీ వెళ్లాం. అప్పటిలో అంత ఎక్కువ రద్దీగా వుండేదికాదు. రోజుకి కనీసం పదిసార్లైనా చూసేవారం. నాలుగు హారతులూ చూసేవాళ్లం. అక్కడ మన భోజనం దొరికేది కాదు. దానికే కాస్త ఇబ్బంది పడ్డాం. అపుడు ఎవరో భక్తుడు ద్వారకామాయి ఎదురు వీధిలో శ్రీ బిచ్చు అయ్యర్ అనే ఆయన 'సాయి మద్రాస్' హోటల్ వుందని అక్కడ మన దక్షిణాది వంటకాలన్నీ వుంటాయని చెపితే వెళ్లాం. తెల్లటి పంచె బనీయన్తో, చక్కగా విభూతి పెట్టుకొని అందరినీ నవ్వుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ, కుశలప్రశ్నలు వేస్తూ ఒకాయన కనిపించారు. ఆయనే బిచ్చు అయ్యర్. వారి పూర్వికులు కాలం నుండీ అంటే మూడు జనరేషన్స్ నుంచి వారు అక్కడ నివసిస్తున్నారు. బిచ్చు అయ్యర్గారి తల్లి, కలలో సాయిబాబా కనిపించి తనకు స్నానం చేయడానికి వేడినీళ్లు కావాలని పంపించమని అడిగారుట. ఆ రోజునుంచి రోజూ ప్రొద్దున అభిషేకానికి బిచ్చు అయ్యర్గారే వేడినీళ్లు పంపిస్తున్నారు. సాయిసంస్థాన్ వారికా అవకాశాన్ని కల్పించారు. ఎంతటి అదృష్టవంతులు ఆ కుటుంబంవారు. వారెంతటి పుణ్యం చేసుకుని వుంటే ఆ అవకాశం కలిగివుంటుంది. ఇలా నా జీవిత కాలంలో ఇలాంటి అంకిత సాయి భక్తులందరినీ కలవడం నా అదృష్టం. ఆకలి భరించలేక సరయిన భోజనం ఎక్కడ దొరుకుతుందా అని వెతుక్కుంటూ వెళ్ళి బాబా భక్తుడిని కలవటం ఇది సాయిలీల కాకపోతే మరేమిటి? ●